సంపుటి :02 సంచిక :272 పేజీలు :07
వెల ₹5
అక్షర దర్బార్
www.aksharadarbar.com
Voice of the people
మంగళవారం 06, జనవరి 2026

## ఏసీబీ వలలో తహసీల్దార్

- భూ బదిలీకి రైతు నుంచి లంచం డిమాండ్
- ప్రైవేటు వ్యక్తి ద్వారా డబ్బు తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ
- ఏసీబీ అదుపులోకి తహసీల్దార్, ప్రైవేటు వ్యక్తి

2

## కూతురి కోసం బీఆర్ఎస్‌కు కడియం ద్రోహం

- ఆయన నైతిక విలువలను గాలికొదిలేశారు..
- వచ్చే ఎన్నికల్లో నమ్మక ద్రోహులకు బుద్ధి చెప్తాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- జనగామలో బీఆర్ ఎస్ సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు సన్మానం

6



## వారంలో 3 రోజులు ప్రజాబాట



- లాంఛనంగా ప్రారంభించిన ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి.
- క్షేత్ర స్థాయిలో విద్యుత్ సమస్యలను గుర్తించి పరిష్కరించటమే కార్యక్రమం లక్ష్యం

4



## మారనున్న జిల్లాల సరిహద్దులు

### హుజురాబాద్ కేంద్రంగా పీవీ జిల్లా ఆశలు సజీవం

- జిల్లాల పునర్వ్యవస్థీకరణపై మంత్రి పొంగులేటి సానుకూల వ్యాఖ్యలు
- అసెంబ్లీ సాక్షిగా వ్యాఖ్యలు.. గత ప్రభుత్వం అశాస్త్రీయంగా విభజన చేసిందంటూ విమర్శలు
- తమ ప్రభుత్వం క్షేత్రస్థాయి నుంచి నివేదికలు తెప్పించుకుంటుందని స్పష్టీకరణ
- అసెంబ్లీలో చర్చ తర్వాత నిర్ణయం తీసుకుంటామని హామీ
- వివిధ జిల్లాల సరిహద్దుల మార్పునకు అవకాశం

2

తెలంగాణలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ అంశం మళ్లీ ప్రధాన చర్చగా మారింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అశాస్త్రీయంగా జిల్లాల విభజన జరిగిందని, ఆ పొరపాటును తమ ప్రభుత్వం సరిదిద్దుతుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణపై నివేదికలు తెప్పించుకుని శాసనసభలో చర్చించిన తర్వాతే శాస్త్రీయంగా మార్పులు చేపడతామని భరోసా ఇచ్చారు. ఈ ప్రకటనతో రాష్ట్రప్రభుత్వం కూడా జిల్లాల పునర్వ్యవస్థీకరణకు అనుకూలమనే సంకేతాలు వచ్చాయి. ఇవన్నీ హుజూరాబాద్ కేంద్రంగా ఉమ్మడి వరంగల్, ఉమ్మడి కరీంనగర్‌లోని కొన్నిమండలాలను కలుపుకొని మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గౌరవార్థం 'పీవీ జిల్లా'ను ఏర్పాటు చేయాలని ఉద్యమిస్తున్న వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. పునర్వ్యవస్థీకరణ జరిగితే వివిధ జిల్లాల సరిహద్దులు మారే అవకాశం ఉందనే చర్చ తెరపైకి వచ్చింది.

– అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి

## తెలంగాణపై పవన్ కల్యాణ్ ఫోకస్

- రాష్ట్ర రాజకీయాల్లోకి జనసేన
- 2028 నాటికి బీజేపీతో జత కూడి పోటీ?
- అసెంబ్లీ ఎన్నికలే పవన్ కల్యాణ్ టార్గెట్
- తాజాగా ఆయన తెలంగాణ కేడర్‌తో భేటీ అవడంతో కొత్త చర్చ

5



## ఎంజీఎంను ప్రక్షాళన చేయాలి

అసెంబ్లీలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి


4



## అభ్యంతరాలుంటే తెలియజేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

6




# మారనున్న జిల్లాల సరిహద్దులు

## హుజురాబాద్ కేంద్రంగా పీవీ జిల్లా ఆశలు సజీవం

- జిల్లాల పునర్వ్యవస్థీకరణపై మంత్రి పొంగులేటి సానుకూల వ్యాఖ్యలు
- అసెంబ్లీ సాక్షిగా వ్యాఖ్యలు.. గత ప్రభుత్వం అశాస్త్రీయంగా విభజన చేసిందంటూ విమర్శలు
- తమ ప్రభుత్వం క్షేత్రస్థాయి నుంచి నివేదికలు తెప్పించుకుంటుందని స్పష్టీకరణ
- అసెంబ్లీలో చర్చ తర్వాత నిర్ణయం తీసుకుంటామని హామీ
- వివిధ జిల్లాల సరిహద్దుల మార్పునకు అవకాశం

**అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి:**

పాలనాపరమైన సౌలభ్యంతోపాటు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గౌరవార్థం హుజూరాబాద్ జిల్లా కేంద్రంగా సుమారు 13–15 మండలాలతో 'పీవీ' జిల్లా ఏర్పాటు చేయాలనే డిమాండ్ కొన్నేళ్ల నుంచి ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉంది. హుజూరాబాదే ఎందుకు జిల్లాకేంద్రం చేయాలనే డిమాండ్ ఉందంటే ఆ ప్రాంతం పీవీ స్వస్థలమైన వంగరకు దగ్గరగా ఉండటమే కారణం. ఇదే డిమాండ్ సాధన కోసం పీవీ జిల్లా సాధన సమితి సభ్యులు కొన్నేళ్ల నుంచి ఉద్యమిస్తున్నారు. ప్రస్తుత రవాణా శాఖ మంత్రి, కాంగ్రెస్ నేత పొన్నం ప్రభాకర్ నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎదుట పీవీ జిల్లా ఏర్పాటు డిమాండ్ పెట్టారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణపై తాజాగా అసెంబ్లీలో మంత్రి పొంగులేటి సానుకూలమైన వ్యాఖ్యలు చేయడం ఉద్యమకారుల్లో కొత్త ఆశలు నింపింది. అలాగే ప్రభుత్వం జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేపడితే హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి తదితర జిల్లాల సరిహద్దులు మారే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

### - మంత్రి వ్యాఖ్యలు ఇవి..

గత పాలకుల హయాంలో రాజకీయ ప్రయోజనాలే పరమావధిగా జిల్లాల విభజన జరిగిందని, దీంతో పరిపాలనా సౌలభ్యం కంటే ప్రజలకు అసౌకర్యమే ఎక్కువగా కలిగిందని మంత్రి పొంగులేటి విమర్శించారు. ఒకే నియోజకవర్గంలోని మండలాలు వేర్వేరు జిల్లాల్లో కలిసిపోవడం వల్ల ప్రజలు తమ పనుల కోసం వందల కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ అశాస్త్రీయతను తొలగించి, భౌగోళిక పరిస్థితులు, ప్రజల అవసరాలకు అనుగుణంగా మార్పులు చేస్తామన్న మంత్రి మాటలు, పీవీ జిల్లా డిమాండ్‌కు మరింత బలాన్ని చేకూర్చాయి.

### - గతంలోనే పొన్నం డిమాండ్లు..

కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రతిపాదన పట్ల సానుకూలంగా ఉన్నట్లు వార్తలు రావడం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వంటి నేతలు గతంలోనే ఈ డిమాండ్‌కు మద్దతు తెలపడం గమనార్హం. పీవీ నరసింహారావు కాంగ్రెస్ దిగ్గజ నేత కావడంతో, ఆయన పేరుతో జిల్లాను ఏర్పాటు చేయడం వల్ల ప్రభుత్వానికి రాజకీయంగానూ మైలేజ్ దక్కుతుందని విశ్లేషణలు వినిపిస్తున్నాయి. అసెంబ్లీలో మంత్రి పొంగులేటి చేసిన ప్రకటన నేపథ్యంలో త్వరలో జరగబోయే కేబినెట్ భేటీలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ అంశంపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని చర్చ నడుస్తోంది.

### ప్రతిపాదిత మండలాలు ఇవే..

**పీవీ జిల్లా ఏర్పాటు ప్రతిపాదనలో భాగంగా ఉమ్మడి వరంగల్, కరీంనగర్ జిల్లాల సరిహద్దుల్లోని 13- 15 మండలాలను విలీనం చేయాలని పీవీ జిల్లా సాధన సమితితోపాటు పలువురు ఉద్యమకారులు డిమాండ్ చేస్తున్నారు. ఈ జాబితాలో హనుమకొండ జిల్లాలోని భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాలు, కరీంనగర్ జిల్లా పరిధిలోని హుజూరాబాద్, జమ్మికుం ట, వీణవంక, ఇల్లందకుంట, శంకరపట్నం, సైదాపూర్, చిగురుమామిడి మండలాలు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్లపల్లి, టేకుమట్ల మండలాలు ఉన్నాయి.**

### - హుజూరాబాదే ఎందుకంటే..

**హుజూరాబాద్ పట్టణాన్ని జిల్లా కేంద్రంగా చేయాలనే డిమాండ్ వెనుక బలమైన కారణాలు ఉన్నాయి. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్వస్థలమైన వంగర గ్రామం హుజూరాబాద్ కు సమీపంలో ఉండటమే కాకుండా, ఆయన తన రాజకీయ ప్రస్థానాన్ని కూడా ఇక్కడి నుంచే ప్రారంభించారు. హనుమకొండ జిల్లాలోని భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ వంటి మండలాలు, కరీంనగర్ జిల్లాలోని హుజూరాబాద్, జమ్మికుంట, వీణవంక వంటి ప్రాంతాలకు హుజూరాబాద్ కేంద్ర బిందువుగా ఉంటుంది. పీవీ జిల్లా ఏర్పాటు ద్వారా ఒకే గొడుగు కిందికి దగ్గరి దగ్గరి మండలాలు వచ్చి, ప్రజలకు పాలన చేరువవుతుందనేది ఈ ప్రాంత వాసుల చిరకాల వాంఛ.**



# ఏసీబీ వలలో తహసీల్దార్

- భూ బదిలీకి రైతు నుంచి లంచం డిమాండ్
- ప్రైవేటు వ్యక్తి ద్వారా డబ్బు తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ
- ఏసీబీ అదుపులోకి తహసీల్దార్, ప్రైవేటు వ్యక్తి

అక్షరదర్బార్, కామారెడ్డి: బాధితుడి నుంచి లంచం తీసుకుంటూ మంగళవారం కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట తహసీల్దార్ యార్లగడ్డ శ్రీనివాసరావు ఏసీబీకి చిక్కాడు. భూమి బదిలీ కోసం ఆశ్రయించిన ఓ రైతు నుంచి సదరు అధికారి రూ.50 వేల లంచం డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. ఏసీబీ అధికారులు ప్రణాళిక ప్రకారం.. బాధితుడు లంచం సొమ్మును ప్రైవేట్ వ్యక్తి చినూరి అజయ్ ద్వారా తహసీల్దార్‌కు అందజేశారు. ఆ సమయంలో మాటు వేసిన ఏసీబీ అధికారులు వారిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. తహసీల్దార్ శ్రీనివాసరావుతో పాటు మధ్యవర్తిగా వ్యవహరించిన అజయ్‌ను అదుపులోకి తీసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి, నిందితులను హైదరాబాద్ నాంపల్లిలోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు.

# ఎంజీఎంను ప్రక్షాళన చేయాలి

### - అసెంబ్లీలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



అక్షరదర్బార్, హనుమకొండ: వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిని ప్రక్షాళన చేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఆయన అసెంబ్లీలో మాట్లాడారు. హైదరాబాద్ తర్వాత వరంగల్ అతిపెద్ద నగరమని, ఇక్కడ విద్య, వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రధానంగా వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలే కాకుండా ఖమ్మం, కరీంనగర్, నల్గొండ జిల్లాలతో పాటు ఛత్తీస్ గడ్ పేషెంట్లు కూడా వస్తుంటారని తెలిపారు. ఇటీవల సీటీ స్కానింగ్ పరికరం పని చేయకపోతే రోగులను హైదరాబాద్ నిమ్స్ కు తరలించాల్సి వచ్చిందని, అధికారులతో మాట్లాడి ఉపశమనం కల్పించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఎంజీఎం ఆసుపత్రిపై ప్రత్యేక దృష్టి సారించి మరింత అభివృద్ధి చేయాలని అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్ వీ, ఏబీవీపీ వంటి సంఘాలు అడ్డుపడుతున్నాయని, 30 విద్యార్థి సంఘాల్లో 28 సంఘాలు ఒప్పుకోగా కేవలం ఈ రెండు సంఘాలు మాత్రమే కేయూ స్థలంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణంపై అభ్యంతరం చెప్తున్నాయని అన్నారు. కేజీ టు పీజీ వరకు విద్య కావాలన్న వారే అడ్డుపడుతుండటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఈ విషయమై ప్రభుత్వం తగిన చర్య తీసుకోవాలని రాజేందర్ రెడ్డి రెడ్డి కోరారు.

# బ్యాంకుల సమన్వయంతో సైబర్ నేరాల కట్టడి

### –మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శబరీష్




అక్షరదర్బార్, మరిపెడ : మహబూబాబాద్ జిల్లాలో పెరుగుతున్న సైబర్ నేరాలు, ఆర్థిక మోసాల నియంత్రణ కోసం జిల్లా ఎస్పీ శబరీష్ బ్యాంకు మేనేజర్లు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. సైబర్ మోసాలు, ఫేక్ కాల్స్, ఫిషింగ్ లింక్స్, క్యూఆర్ కోడ్ మోసాలు, ఆన్‌లైన్ మరియు ఇన్‌స్టంట్ లోన్ల మోసాలపై చర్చించారు. బ్యాంకు ఉద్యోగులు అప్రమత్తంగా వ్యవహరించి, అనుమానాస్పద లావాదేవీలు గుర్తించిన వెంటనే ఖాతాలను తాత్కాలికంగా ఫ్రీజ్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. బ్యాంకులు–పోలీసుల సమన్వయం, ఏటీఎం కేంద్రాల్లో భద్రత, సీసీటీవీ, డోర్ లాకింగ్ సిస్టమ్ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి. హెల్ప్ లైన్ 1930 లేదా cyber-crime.gov.in ద్వారా ఫిర్యాదు చేయాలని, ఏటీఎం పిన్, ఓటీపీ, సీవీవీ, ఖాతా వివరాలను ఎవరికి ఇవ్వవద్దని సూచించారు. సమావేశంలో డీఎస్పీ అడ్మిన్ గండ్రతి మోహన్, టౌన్ డీఎస్పీ తిరుపతిరావు, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ నరేందర్, రూరల్ సీఐ సర్వయ్య బయ్యారం, సీఐ రవికుమార్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# ఫార్మసీ అధికారుల పాత్ర కీలకం

- డీఎంఅండ్ హెచ్ వో డాక్టర్ అప్పయ్య

అక్షరదర్బార్, హనుమకొండ: ప్రజా ఆరోగ్య సంక్షేమంలో ఫార్మసీ అధికారుల పాత్ర అత్యంత కీలకమని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లం అప్పయ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సమావేశ ప్రాంగణంలో హన్మకొండ, వరంగల్ జిల్లాల ఫార్మసీ అధికారుల అసోసియేషన్ల క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అప్పయ్య మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఫార్మసిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో ప్రత్యేక ఫార్మసీ డైరెక్టరేట్ ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రికి వివరించినట్లు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బత్తిని సుదర్శన్ గౌడ్ తెలిపారు. కొత్త మెడికల్ కళాశాలలో వాటి అనుబంధ ఆస్పత్రుల్లో అవసరమైన ఫార్మసీ ఆఫీసర్స్, సీనియర్ ఫార్మసీ ఆఫీసర్స్ తోపాటు చీఫ్ ఫార్మసీ ఆఫీసర్



పోస్టుల మంజూరికి మంత్రిని కలిసి వివరించగా మంత్రి సానుకూలంగా స్పందించినట్లు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కందకట్ల శరత్ బాబు చెప్పారు. రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ మాజీ ఉపాధ్యక్షుడు ఉప్పు భాస్కరరావు మాట్లాడుతూ మెడికల్ రిక్రూట్మెంట్ బోర్డ్ ద్వారా ఫార్మసిస్ట్ గ్రేడ్ 2 పోస్టుల భర్తీ ప్రక్రియ చివరి దశకు చేరుకుందని, త్వరలోనే ఫార్మసీ ఆఫీసర్స్ పోస్టుల నియామక ప్రక్రియ పూర్తికానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి వరంగల్ జిల్లా అధ్యక్షుడు నార్ల వేణు, కార్యదర్శులు సతీష్, రాజేందర్ లు, వరంగల్ సీఎంఎస్ ఇన్చార్జ్ ఫార్మసీ ఆఫీసర్ నాగమణి, హన్మకొండ సీఎంఎస్ సీనియర్ ఫార్మసీ ఆఫీసర్ వి నళిని, ఎంజీఎం సీనియర్ ఫార్మసీ ఆఫీసర్ మరియమ్మ, అసోసియేషన్ నాయకులు సంతోష్, బిక్షపతి, సత్యం, నాగేందర్, రమేష్, విజయ, సునీత, విజయలక్ష్మి, శ్రీదేవి, స్పజన, సరళతోపాటు సుమారు వందమంది హన్మకొండ, వరంగల్ జిల్లాల ఫార్మసీ అధికారులు పాల్గొన్నారు.

# ప్రాణాంతక చైనా మాంజాను విక్రయించొద్దు

-ఎస్ఐ శ్రావణ్ కుమార్



అక్షరదర్బార్, చిట్యాల : మనుషులు, పక్షులు, జంతువులు, పర్యావరణానికి తీవ్ర హానికరమైన చైనా మాంజాను ప్రభుత్వం నిషేధించిందని, ఎట్టి పరిస్థితుల్లోనూ దానిని విక్రయించవద్దని చిట్యాల ఎస్ఐ శ్రావణ్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలు ఎగురవేసే సమయంలో చైనా మాంజా వాడటం వల్ల అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. చైనా మాంజా కారణంగా పలువురు మృతి చెందడంతో పాటు అనేక పక్షులు గాయపడుతున్నాయని, పర్యావరణం దెబ్బతింటోందని తెలిపారు. చైనా మాంజాను అమ్మినట్లు లేదా నిల్వ చేసినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.



# జీపీ పాలక వర్గానికి సన్మానం

అక్షరదర్బార్, శాయంపేట : శాయంపేట మండలం సూర్యానాయక్ తండా గ్రామంలో నూతనంగా ఏర్పడిన గ్రామ పంచాయతీ పాలక వర్గం, పంచాయతీ కార్యదర్శిని తెలంగాణ స్టేట్ ట్రైబల్ లీడర్ మాలోతు లింగు నాయక్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల ఆశలు–ఆకాంక్షలను ప్రతిబింబించేలా పాలక వర్గం పనిచేయాలని సూచించారు. సర్పంచ్ లావుడియా రమ రవీందర్ నాయక త్వంలో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు సమిష్టి కృషి చేయాలని కోరారు. సర్పంచ్ గ్రామాభివృద్ధే లక్ష్యంగా పారదర్శక పాలన అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలో వసతులు కల్పించాలి

యూనిఫాం పంపిణీ చేసిన సర్పంచ్ వంశావతి రమేష్

అక్షరదర్బార్, వెంకటాపూర్ : అంగన్వాడీ కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని పిల్లల అభివృద్ధికి కృషి చేయాలని లక్ష్మీదేవి పేట గ్రామ సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్, ఉపసర్పంచ్ కొండ తిరుపతిలు అన్నారు. లక్ష్మీదేవిపేట గ్రామంలోని రాజేశ్వరరావుపల్లి అంగన్వాడీ కేంద్రంలో టీచర్ కొండ మాధవి ఆధ్వర్యంలో పిల్లలకు సర్పంచ్, ఉపసర్పంచ్ చేతుల మీదుగా యూనిఫాం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీలు, పిల్లలకు పౌష్టికాహారం



అందిస్తూ శారీరక, మానసిక అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీల పటిష్ఠ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. కార్యక్ర మంలో వార్డు సభ్యులు గోస్కుల వినయ్, మూడు లీలా, గన్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు పెన్నులు పంపిణీ

అక్షర దర్బార్, నల్లబెల్లి : నల్లబెల్లి మండలం రంగాపురం గ్రామంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి జన్మదినం సందర్భంగా సర్పంచ్ ఓరుగంటి మాధురి రాజు ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకు పెన్నులు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో 7వ వార్డు సభ్యుడు జోగు ప్రభాకర్, రాపర్తి అనిల్, మార్తా రవీందర్ పాల్గొన్నారు

# కోతుల బెడద నివారణకు కొండెంగ

అక్షరదర్బార్, చిట్యాల : గత కొన్నేళ్లుగా చిట్యాల మండల కేంద్ర ప్రజలను కోతుల బెడద తీవ్రంగా వేధిస్తోంది. కోతులు స్వైరవిహారం చేయడంతో పలువురు గాయపడగా, ప్రజలు భయాందోళనకు



గురయ్యారు. గ్రామ పరిస్థితిని గమనించిన నూతన సర్పంచ్ తవటం లక్ష్మీ అంతయ్య కోతుల బెడదను తగ్గించేందుకు కొండెంగను తీసుకు రావడంతో కోతులు గ్రామాన్ని విడిచి వెళ్తున్నాయని గ్రామస్తులు తెలిపారు. తక్షణమే స్పందించి సమస్యకు పరిష్కారం చూపిన సర్పంచ్ చర్యపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# రోస్టర్ విధానంలో మార్పులు చేయాలి



అక్షరదర్బార్, మొగుళ్లపల్లి : ఎస్సీ వర్గీకరణ అనంతరం అమలవుతున్న రోస్టర్ విధానంతో విద్య, ఉద్యోగ రంగాల్లో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని రాష్ట్ర మాల ఎంటర్ప్రైజర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డీపీఎస్ ఫౌండేషన్ చైర్మన్ దర్శనాల సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పోలీస్ శాఖ నియామకాల్లో 60 ఉద్యోగాలకు గాను మాల సామాజికవర్గానికి ఒక్క ఉద్యోగం కూడా కేటాయించకపోవడం దురదృష్టకరమన్నారు. ఈ అంశాన్ని ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు అసెంబ్లీలో ప్రస్తావించడం హర్షణీయమని తెలిపారు. రోస్టర్ విధానంలో తక్షణమే మార్పులు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, రావు రాజు తదితరులు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన సూర్య

అక్షరదర్బార్, వెంకటాపూర్ : వెంకటాపూర్ మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దొడ్డే పైడయ్య అనారోగ్యంతో మృతి చెందగా, ఈ విషయం తెలుసుకున్న మంత్రి సీతక్క తనయుడు సూర్య మంగళవారం నర్సాపూర్‌కు చేరుకుని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు బొచ్చు అశోక్, మాజీ సర్పంచ్ పాముకుంట్ల భద్రయ్య, నాయకులు బొచ్చు సమ్మయ్య, చిలువేరు రాజేందర్, మైస భిక్షపతి, యువజన కాంగ్రెస్ నాయకులు అప్పిడి మహిపాల్‌రెడ్డి, నరేష్, తిరుపతి (మొండయ్య), మేకల రాజేష్, కన్నం మహేందర్, బండి రమేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు కోటీశ్వరులే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



అక్షర దర్బార్, పరకాల: మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ భవాని నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డీఆర్డీఏ అధికారులు, పరకాల ఇందిరా మహిళా పాల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్ చీఫ్ ప్రమోటర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా ఆత్మవిశ్వాసం, నమ్మకానికి ప్రతిరూపమని అన్నారు. ప్రస్తుతం పరకాల ఇందిరా మహిళా డైరీకి 10 వేల మందికి పైగా సభ్యులు ఉన్నారని తెలిపారు. గేదలు లేని మహిళలకు సబ్సిడీ రుణాలు, గడ్డి విత్తనాలు, మందులు, తక్కువ ధరలో దాన, వెటర్నరీ సేవలు అందిస్తామని చెప్పారు. ముల్కనూరు డైరీ సహకారంతో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి పశుపోషణపై అవగాహన కల్పిస్తామన్నారు. డైరీ పరిధిలో 58 పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాలు ఉన్నాయని, 70 ఏళ్లలోపు మహిళలు సభ్యత్వానికి అర్హులని తెలిపారు. డైరీ పనులు త్వరలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని పేర్కొన్నారు.



# సీఐ, ఎస్ఐని కలిసిన జేవైహెచ్ పీఎస్ నేతలు

అక్షరదర్బార్, చిట్యాల : చిట్యాల మండల జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు గొర్రె అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో సంఘ నాయకులు మంగళవారం చిట్యాల సీఐ దగ్గు మల్లేష్ యాదవ్, ఎస్ఐ శ్రావణ్ కుమార్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని యాదవ సంఘానికి సంబంధించిన సమస్యలను పోలీస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వివిధ రంగాల్లో వెనుకబాటుకు గురవుతున్న యాదవుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి జునువాల వివేక్, నైన్‌పాక గ్రామ అధ్యక్షులు ఉమ్మనవేన రాజ్‌కుమార్, బావు అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# పద్మశాలీ సమావేశాన్ని విజయవంతం చేయాలి

అక్షరదర్బార్, చిట్యాల : ఈనెల 8న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పద్మశాలి కమ్యూనిటీ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు గోనే బాస్కర్ తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు కామార్థపు మురళి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచెర్ల రామ్‌చందర్‌రావు ముఖ్య అతిథులుగా హాజరై సంఘ భవిష్యత్ కార్యాచరణపై మార్గదర్శనం చేయనున్నట్లు చెప్పారు. సమావేశం అనంతరం నూతనంగా ఎన్నికైన పద్మశాలి ప్రజాప్రతినిధులకు సన్మానంతో పాటు జిల్లా కమిటీ ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల నుంచి పద్మశాలి సంఘ నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.




# కొండాయిలుపల్లెలో ప్రజాబాట కార్యక్రమం

అక్షరదర్బార్, నల్లబెల్లి : నల్లబెల్లి మండలం కొండాయిలుపల్లె గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజాబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడి లక్ష్మణ్ మధుకర్ పాల్గొని గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యుత్ సరఫరా బకాయిలు, భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జీపీ నూతన పాలక వర్గానికి సన్మానం

అక్షర దర్బార్, శాయంపేట : శాయంపేట మండలం సూర్యనాయక్ తండా గ్రామ పంచాయతీ పాలక వర్గాన్ని, పంచాయతీ కార్యదర్శిని తెలంగాణ స్టేట్ ట్రైబల్ లీడర్ మాలోతు లింగు నాయక్ ఘనంగా సత్కరించారు. గ్రామ అభివృద్ధికి నాయకత్వ బాధ్యతలు చేపట్టిన సర్పంచ్‌తో పాటు పాలక వర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాలోతు లింగు నాయక్ మాట్లాడుతూ.. ప్రజల ఆశలు—ఆకాంక్షలను ప్రతిబింబించేలా పాలక వర్గం పనిచేయాలని కోరారు. గ్రామ సర్పంచ్ లావుడియా రమ రవీందర్ నాయకత్వంలో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే దిశగా సమిష్టి కృషి చేయాలని సూచించారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పారదర్శక పాలన అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు పాల్గొన్నారు.





# వారంలో 3 రోజులు ప్రజాబాట

- లాంఛనంగా ప్రారంభించిన ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి
- క్షేత్ర స్థాయిలో విద్యుత్ సమస్యలను పరిష్కరించటమే లక్ష్యం

అక్షరదర్బార్, హనుమకొండ: విద్యుత్ వినియోగదారుల వద్దకు నేరుగా వెళ్లి వారి విద్యుత్ సమస్యలను తెలుసుకొని పరిష్కరించే కార్యక్రమమే 'ప్రజా బాట' అని ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి అన్నారు. మంగళవారం హన్మకొండ సర్కిల్ పరిధిలో ఎస్ ఎస్ 29, భవానినగర్ నక్కలగుట్ట సెక్షన్ లో 'ప్రజాబాట' కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి కాలనీ వాసులతో కలసి క్షేత్రస్థాయిలో తిరిగి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం సీఎండీ మాట్లాడుతూ అధికారులు నేరుగా ప్రజల వద్దకు వెళ్లి వాళ్ల సమస్యలను తెలుసుకొని పరిష్కరించడమే ప్రజా బాట లక్ష్యమని



సీఎండీ అన్నారు . వారంలో మూడు రోజులు (ప్రతి మంగళవారం, గురువారం, శనివారం) ప్రజా బాట నిర్వహించబడుతుందని అన్నారు. అన్ని సర్కిళ్లలో డీఈలు, ఏడీఈలు, ఏఈలు విడివిడిగా క్షేత్ర స్థాయిలో, సిబ్బందితో కలిసి గ్రామాలను నేరుగా సందర్శించాలన్నారు .11 కేవీ ఫీడర్ల వారిగా గ్రామాలను షెడ్యూల్ చేసి కార్యక్రమం తేదీకి ఒక రోజు ముందుగానే సర్కిల్ వాట్స్ అప్ గ్రూపుల్లో పోస్ట్ చేస్తూ, అలాగే ఆ ప్రాంత వినియోగదారులకు తెలిసేలా వాట్స్ అప్ గ్రూపుల్లో ప్రచారం చేయాలని అన్నారు. 11 కేవీ లైన్లు, డీటీఆర్ స్ట్రక్చర్లు ఎల్‌టి లైన్లలోని లోపాలను అక్కడికక్కడే గుర్తించి సరిచేయాలన్నారు. వంగి ఉన్న స్తంభాలు, క్రాస్ ఆర్మ్స్ రెక్టిఫికేషన్స్లో లెవల్ రోడ్ క్రాసింగ్‌లను గుర్తించడం, సరిచేయడం వంటి పనులను చేపట్టాలన్నారు. అనవసరమైన ఎల్బీలను నివారించడానికి నియంత్రణ ఏబీ స్విచ్‌లను ఏర్పాటు చేయలన్నారు. డీటీఆర్ లు ఎక్కువగా లోడ్ అవుతున్నట్లు గుర్తిస్తే వాటి సామర్థ్యం పెంపు, ఎల్టీ లైన్లను బలోపేతం చేయడం, ఎర్తింగ్ చేయడం, వంగిన పోల్ సరిదిద్దడం లాంటి పనులు చేపట్టి వినియోగదారుల్లో మరింత నమ్మకం, విశ్వసనీయతను పెంపొందించాడనికి ప్రతి ఒక్క ఉద్యోగి నిబద్ధత్తో పని చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆపరేషన్ టి మధుసూదన్, సీజియం కె రాజు చౌహాన్, హన్మకొండ ఎస్ఈ పి మధుసూదన్ రావు, డీఈ హన్మకొండ సాంబరెడ్డి, డీఈ టెక్నికల్ ఏ విజయేందర్ రెడ్డి, దర్శన్ కుమార్, ఏడీఈ ఇంద్రసేనా రెడ్డి, ఏఈ ప్రవీణ్, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు .

# ఖచ్చితత్వం ప్రజాస్వామ్యానికి కీలకం

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
- రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

అక్షరదర్బార్, భూపాలపల్లి: పొరపాటులేని తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీల సహకారం అవసరమని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో పురపాలక తుది ఓటరు జాబితా రూపకల్పనపై అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితా స్వచ్ఛత ఖచ్చితత్వం ప్రజాస్వామ్యానికి కీలకమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా, అర్హత లేని పేర్లు తొలగించే ప్రక్రియలో రాజకీయ పార్టీలు నిర్మాణాత్మక



సూచనలు ఇవ్వాలని కోరారు. ఓటరు నమోదు, మార్పులు, తొలగింపులపై అభ్యంతరాలు ఉంటే నిర్ణీత గడువులో సమర్పించాలని, ఫీల్డ్ స్థాయిలో విచారణ నిర్వహించి తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, టీపీఓ సునీల్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఫోటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమానికి కృషి చేస్తాం

**సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రమేష్, సంజీవ్**

అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండలం ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని సంఘం అధ్యక్షులు చింతల రమేష్, కోశాధికారి మాచర్ల సంజీవ్ అన్నారు. మంగళవారం చిట్యాల మండల కేంద్రంలో ప్రధాన కార్యదర్శి కట్కూరి రమేష్ , చిట్యాల మండల ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంఘం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న కోశాధికారి మాచర్ల సంజీవ్, బయగాని సందీప్ లను శాలువతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బండి రాజు, ప్రచార కార్యదర్శి సరిగొమ్ముల రాజేందర్, పుల్ల రవితేజ, మెరుగు మహేందర్, టేకు రవి, ఆరేపల్లి లక్ష్మణ్ ,టేకు సతీష్, బండి రాజు, గుర్రపు తిరుపతి, పుప్పాల నరేష్, సిరంగి ప్రశాంత్, మియాపురం రాజేంద్ర చారి, కొల్లూరి అశోక్, మేదరి సునీల్, నరేందుల రాజు, నోముల కిరణ్, ఈరవేణి సాంబయ్య, కట్కూరి రాజు, కంది రమేష్, చిన్నల సాయి కృష్ణ, సకినాల రాకేష్, చిన్నమల్ల అనిల్ కుమార్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభం

అక్షర దర్బార్, చిట్యాల : నడవడానికి సైతం కష్టంగా మారిన చిట్యాల స్మశాన వాటిక చలివాగుకు వెళ్లే దారి అభివృద్ధి పనులు మంగళవారం మాజీ ఎంపీటీసీ కట్కూరి పద్మ నరేందర్ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. స్థానిక ఎమ్మెల్యే సత్యనారాయణ రావు కృషితో చిట్యాల స్మశాన వాటికకు వెళ్లే వాగు దారికి రూ.70 లక్షల నిధులు మంజూరు కాగా మాజీ ఎంపీటీసీ కట్కూరి పద్మ నరేందర్



ఆధ్వర్యంలో పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ గంగాధర్ రవీందర్ యూత్ ప్రెసిడెంట్ అల్లం రాజు బుర్ర రాజ కుమార్ రైతులు బుర్ర మొగిలి గోల్కొండ రాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణపై పవన్ కల్యాణ్ ఫోకస్

- రాష్ట్ర రాజకీయాల్లోకి జనసేన
- 2028 నాటికి బీజేపీతో జత కూడి పోటీ?
- అసెంబ్లీ ఎన్నికలే పవన్ కల్యాణ్ టార్గెట్
- తాజాగా ఆయన తెలంగాణ కేడర్‌తో భేటీ అవడంతో కొత్త చర్చ

అక్షరదర్బార్, హైదరాబాద్ : తెలంగాణ రాజకీయ ముఖచిత్రంపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ తనదైన ముద్ర వేసేందుకు ఆయన సిద్ధమవుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించి, ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పవన్ ఇప్పుడు తన దృష్టిని తెలంగాణపై మళ్లించారు. తాజాగా తెలంగాణలోని జనసేన ప్రతినిధులు, ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు, వార్డ్ సభ్యులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ అంశం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. భేటీలో ఆయన కేడర్‌కు దిశానిర్దేశం చేస్తూ.. 2028 అసెంబ్లీ ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని పనిచేయాలని పిలుపునివ్వడం ద్వారా తెలంగాణలో జనసేన కార్యకలాపాలు ముమ్మరం కానున్నాయనేది స్పష్టమైంది.



**- బీజేపీతో పొత్తు లాంఛనమే..**

బీజేపీతో పొత్తు అంశంపై పవన్ కల్యాణ్ ఇప్పటికే సానుకూల సంకేతాలు ఇచ్చారు. ఏపీలో టీడీపీ, జనసేన కూటమి విజయవంతమైన రీతిలోనే, తెలంగాణలోనూ బీజేపీతో కలిసి ప్రయాణించడం ద్వారా బలమైన ప్రత్యామ్నాయంగా ఎదగాలని పవన్ భావిస్తున్నట్లు తాజా సమీకరణాలను చూస్తే అర్థమవుతుంది. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడం ద్వారానే పొత్తులో గౌరవప్రదమైన స్థానాలను దక్కించుకోవచ్చని ఆయన తన కార్యకర్తలకు సూచించారు. గత ఎన్నికల్లో కొన్ని స్థానాలకే పరిమితమైన జనసేన, వచ్చే ఎన్నికల నాటికి రాష్ట్రవ్యాప్తంగా తన ఉనికిని చాటుకోవాలని కృతనిశ్చయంతో ఉన్నట్లు కనిపిస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో, తెలంగాణ బీజేపీ బాధ్యతలలో పవన్ కళ్యాణ్ క్రియాశీలక పాత్ర పోషిస్తారనే ప్రచారం కూడా మొదలైంది. బీజేపీ అగ్రనాయకత్వంతో ఆయనకు ఉన్న సన్నిహిత సంబంధాల దృష్ట్యా, తెలంగాణలో పార్టీల మధ్య సమన్వయం పెంచి, ఓట్ల చీలకను అరికట్టడంలో పవన్ కీలక వ్యూహకర్తగా మారే అవకాశం ఉంది. రానున్న రోజుల్లో రాష్ట్రంలో జనసేన చేపట్టనున్న కార్యక్రమాలు, బీజేపీతో జరగబోయే చర్చలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీయనున్నట్లు రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.



# బాధిత కుటుంబాలకు మాజీ స్పీకర్ పరామర్శ

అక్షరదర్బార్, శాయంపేట : శాయంపేట మండల కేంద్రంలో పలు బాధిత కుటుంబాలను తెలంగాణ తొలి స్పీకర్, శాసనసభ ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి మంగళవారం పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ టౌన్ మాజీ అధ్యక్షులు పొడిశెట్టి గణేష్ భార్య రోడ్డు ప్రమాదానికి గురికావడంతో వారి పరిస్థితిని తెలుసుకున్నారు. అలాగే ఇటీవల మరణించిన మంత్రి రవీందర్, గోరంట్ల నరసయ్య మృతుల కుటుంబాలను, సూరంపేట మరియు గట్ల కనపర్తి గ్రామాల్లో మరణించిన కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు గుర్రం రవీందర్, రమేష్, నాగరాజ్, కర్ణాకర్, తరుణ్ గోపి, మహేందర్ రెడ్డి, రంజిత్, సారయ్య, విజయ్ పాల్గొన్నారు.




# విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రజాబాట

అక్షర దర్బార్ శాయంపేట : క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ చందూలాల్ తెలిపారు.శాయంపేట మండలం జోగంపల్లి గ్రామంలో సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజాబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ క్రమంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద చెత్తాచెదారం తొలగించడంతో పాటు స్థానిక విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం 1912 నంబర్ కు సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మారబోయిన ప్రభాకర్, ధీన ప్రభాకర్, నూరవీధి తిరుపతి పాల్గొన్నారు.

# ఉద్యోగులకు ఆరోగ్య భద్రత కల్పించాలి

**– టీఎన్ జీవోస్ జిల్లా అధ్యక్షుడు బూరుగు రవికుమార్**

అక్షరదర్బార్, చిట్యాల : ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు, డీఏలను వెంటనే విడుదల చేసి ఆరోగ్య భద్రత కల్పిస్తూ హెల్త్ కార్డులు అందించాలని టీఎన్‌జీవోస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు బూరుగు రవికుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం చిట్యాల మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన టీఎన్‌జీవోస్ తాలూకా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. పంచాయతీ సెక్రట రీల సమస్యలను పరిష్కరించి పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, సరెండర్ లీవ్, మెడికల్ బిల్లులు, జీపీఎఫ్‌ను తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఏ. దశరథరామారావు, అసోసియేట్ అధ్యక్షులు కే. సురేందర్‌రెడ్డి, చిట్యాల తాలూకా అధ్యక్షులు అడగని సంబశివారావు, కార్యదర్శి రమణకుమార్, కోశాధికారి ప్రేమ్‌కుమార్, ఉద్యోగులు పాల్గొన్నారు.






# విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలి

అక్షరదర్బార్, వెంకటాపూర్ : ప్రతి విద్యార్థి క్రమశిక్షణను అలవాటు పరచుకోవాలని వేదవ్యాస ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోశాల వీరమల్లు అన్నారు. విద్యార్థుల్లో అక్షర సౌందర్యం, ఏకాగ్రత పెంపొందించాలనే లక్ష్యంతో వేదవ్యాస పాఠశాల ప్రాంగణంలో గుడ్ హ్యాండ్‌రైటింగ్ పోటీ నిర్వహించారు. ఈ పోటీలో 1వ తరగతి నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గీతల పేపర్‌పై నిర్ణీత సమయంలో పేరాగ్రాఫ్ లేదా కథను రాసి తమ ప్రతిభను చాటారు. అక్షరాల స్పష్టత, శుభ్రత, సమతుల్యత ఆధారంగా మూల్యాంకనం చేయనున్నట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు త్వరలో బహుమతులు అందజేయనున్నట్లు ప్రకటించారు.




# చిన్నారులకు పౌష్టికాహారం, దుస్తుల పంపిణీ

అక్షరదర్బార్, నల్లబెల్లి : నల్లబెల్లి మండలం బజ్జుతండ గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు దుస్తులు, గర్భిణీలు మరియు బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బజ్జుతండ గ్రామ సర్పంచ్ జాటోత్ చిన్న రవి మాట్లాడుతూ, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ హేమలత, ఉపసర్పంచ్ తేజవత్ గణేష్, వార్డు సభ్యులు తేజవత్ వెంకట్రాం, జాటోత్ లాలు, బాలు తదితరులు పాల్గొన్నారు.

# గెలిచినా, ఓడినా లెక్క చెప్పాల్సిందే

అక్షర దర్బార్ శాయంపేట : పోటీలో ఉన్న సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు ఓడినా, గెలిచినా ఎన్నికల ఖర్చుల లెక్కలు చెప్పాలని ఎంపీడీవో ఫణిచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. శాయంపేట మండలంలోని గ్రామాలలో పోటీ చేసిన అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చు వివరాలను సంబంధిత నమూనా పత్రంలో రాసి అవసరమైన పత్రముల బిల్లులు జతచేసి జనవరి 7 2026లోపు సంబంధిత గ్రామపంచాయతీ కార్యాలయం లేదా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అందజేయాలని కోరారు. సంబంధిత ఎన్నికల ఖర్చుల వివరాలు, ఎన్నికలకు సంబంధించిన బ్యాంకులో ఖాతా తెరిచిన లావాదేవీల వివరాలు బ్యాంకు స్టేట్మెంట్ తో సహా అందజేయాలని తెలిపారు. లేనిచో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం తీసుకునే చర్యలకు బాధ్యులవుతారని హెచ్చరించారు.



# బీఆర్ఎస్‌ను విమర్శిస్తే చూస్తూ ఊరుకోం

**–మండల పరిషత్ మాజీ కో-ఆప్షన్ మెంబర్ షేక్ గౌస్**



అక్షరదర్బార్, శాయంపేట : బీఆర్ఎస్ పార్టీపై ఎమ్మెల్సీ కవిత చేసిన ఆరోపణలు సరికాదని మండల పరిషత్ మాజీ కో-ఆప్షన్ సభ్యులు షేక్ గౌస్ అన్నారు. శాయంపేట మండలం కాట్రపల్లి గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ కవితకు పార్లమెంట్, శాసనమండలి సభ్యత్వాలు ఇచ్చి గౌరవించిందని గుర్తుచేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పదవులు అనుభవించిన ఆమె, పార్టీపై ఆరోపణలు చేయడం అనుచితమన్నారు. లిక్కర్ స్కామ్ వల్ల పార్టీ ప్రతిష్ట దెబ్బతిందని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ ప్రసాదించిన ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# కూతురి కోసం బీఆర్ఎస్ కు కడియం ద్రోహం

- ఆయన నైతిక విలువలను గాలికొదిలేశారు..
- వచ్చే ఎన్నికల్లో నమ్మక ద్రోహులకు బుద్ధి చెప్తాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- జనగామలో బీఆర్ ఎస్ సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు సన్మానం



అక్షరదర్బార్, జనగామ : తెలంగాణ ఉద్యమంలో తన పాత్ర లేకపోయినా కడియం శ్రీహరికి బీఆర్ఎస్ సముచిత గౌరవం ఇచ్చిందని, కానీ.. ఆయన కేవలం కుమార్తె ఎంపీ సీటు కోసం బీఆర్ ఎస్‌కు ద్రోహం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. జనగామ జిల్లాకేంద్రంలో మంగళవారం ఆయన స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజశ్వర్‌రెడ్డితో కలిసి బీఆర్ ఎస్ మద్దతుతో గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులను సన్మానించి మాట్లాడారు. బీఆర్ఎస్ నుంచి కడియం శ్రీహరి అన్నిరకాల పదవులు అనుభవించారని, పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో ఆయన కాంగ్రెస్ పార్టీ పంచన చేరారని మండిపడ్డారు. కడియం వంటి నమ్మకద్రోహులకు ప్రజలు రాబోయే రోజుల్లో తప్పకుండా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. నిజాయితీ గల కార్యకర్తలే పార్టీకి అసలైన బలమని కేటీఆర్ స్పష్టం చేశారు. నాయకులు పార్టీ వీడినా క్షేత్రస్థాయిలో ప్రజలు గులాబీ జెండా వెంటే ఉన్నారని చెప్పారు. దశాబ్దాల పాటు రాజకీయాల్లో ఉన్న కడియం శ్రీహరి నైతిక విలువలను గాలికొదిలేశారని మండిపడ్డారు. పార్టీ గౌరవించి ఉపముఖ్యమంత్రి పదవి ఇస్తే దానికి విలువివ్వకుండా స్వార్థ రాజకీయాలకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు కసిదీర ఓటుతో సమాధానం చెబుతారని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం పోరాడిన కేసీఆర్ వెంటే ప్రజలు ఉంటారని కడియం శ్రీహరి తెలుసుకోవాలని సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కొత్తగా గెలిచిన సర్పంచులు గ్రామాల్లో పార్టీ పటిష్టతకు కృషి చేయాలని కోరారు. రేవంత్ రెడ్డి అసమర్థ పాలనను ఎండగట్టడంలో కార్యకర్తలు వెనక్కి తగ్గకూడదని పిలుపునిచ్చారు. అక్రమ కేసులు, బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని కేటీఆర్ పునరుద్ఘాటించారు. జనగామ గడ్డపై బీఆర్ఎస్ విజయదుందుభి మ్రోగించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అఖండ విజయం సాధించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. సర్పంచులుగా గెలిచిన వారంతా మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం శ్రమించాలని కోరారు. ప్రభుత్వం ఎన్ని బెదిరింపులకు పాల్పడినా నిబద్ధతతో నిలబడిన కార్యకర్తలను అభినందించారు. జనగామలో ప్రజల ఉత్సాహం చూస్తుంటే కేసీఆర్ మళ్లీ సీఎం అయినట్లు కనిపిస్తోందని చెప్పారు. పదవుల కోసం పార్టీ మారిన కడియం శ్రీహరి వంటి వారికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కేసీఆర్ పాలన కోసం ప్రజలు కసితో ఎదురుచూస్తున్నారని వెల్లడించారు. వీరనారి చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య పుట్టిన ఈ గడ్డపై గులాబీ జెండా మళ్లీ ఎగరడం ఖాయమని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

## మరిన్ని ఈవీ బస్సులు కేటాయించాలి

**అసెంబ్లీలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



అక్షరదర్బార్, హనుమకొండ: ఉమ్మడి వరంగల్ జిల్లాకు మరిన్ని ఎలక్ట్రిక్ వాహన (ఈవీ) బస్సులను కేటాయించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఆయన అసెంబ్లీలో మాట్లాడారు. ఎలక్ట్రిక్ టూ– వీలర్స్‌లో బ్యాటరీలు బ్లాస్ట్ అవుతూ మరణిస్తున్నారనే భయం ప్రజల్లో నెలకొన్నదని, అలాంటి అపోహలను తొలగిస్తూ ఎలక్ట్రిక్ వాహనాలపై విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగంపై ప్రభుత్వం ప్రత్యేక పాలసీ తీసుకుని ఉంటే దాని వివరాలను వెల్లడించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఎమ్మెల్యే నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ జిల్లాకు 100 ఈవీ ఎలక్ట్రిక్ బస్సులను కేటాయించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా మంత్రి పొన్నం హామీ ఇచ్చారు.

## అభ్యంతరాలుంటే తెలియజేయాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం



అక్షరదర్బార్, వరంగల్: జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపాలిటీల పరిధిలో రూపొందించిన ముసాయిదా ఓటరు జాబితాను పరిశీలించి, ఏవైనా అభ్యంతరాలు, మార్పులు, చేర్పులు అవసరం ఉంటే సూచనలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మున్సిపల్ పట్టణాల పరిధిలో ముసాయిదా ఓటరు జాబితాను రూపొందించడం జరిగిందన్నారు. ఇప్పటికే గత డిసెంబర్ 31న డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేసి, అన్ని మున్సిపాలిటీల వారీగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు జరిపారని గుర్తు చేశారు. ముసాయిదా జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే, తుది జాబితాను వెలువరించకముందే గడువు (జనవరి 8) లోగా తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు చేయాల్సిన వాటిని తగిన ఆధారాలు పరిశీలించి తప్పనిసరిగా సవరిస్తామని తెలిపారు. ఓటరు జాబితాలో డూప్లికేషన్ లేకుండా, ఇతర వార్డుల పరిధిలో ఉన్న ఓటర్లను వారు నివసిస్తున్న వార్డు పరిధిలోని ఓటరు జాబితాలోకి చేర్చడం, కుటుంబ సభ్యులైన ఓటర్లు అందరూ సాధ్యమైనంత వరకు ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముసాయిదా జాబితాలో ఎక్కడైనా మరణించిన వారి ఓట్లు, రెండు చోట్ల నమోదైన ఓట్ల సమాచారం తెలిస్తే, తగిన ఆధారాలతో వివరాలు అందించాలని, వాటిని తప్పనిసరిగా తొలగిస్తామని అన్నారు. అభ్యంతరాలను సమగ్రంగా పరిశీలించి, వాటిని పరిష్కరించిన మీదట ఈ నెల 10న తుది ఓటరు జాబితాను వెలువరించడం జరుగుతుందన్నారు.

## ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు 8లోగా ఇవ్వాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

అక్షరదర్బార్, పరకాల: పరకాల మున్సిపాలిటీ పరిధిలో రూపొందించిన ముసాయిదా ఓటర్ల జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 8వ తేదీలోగా తెలియజేయాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సూచించారు.మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఓటర్ల జాబితాపై సలహాలు, సూచనలు, అభ్యంతరాలపై చర్చించారు. ఈ నెల 1న ముసాయిదా జాబితా ప్రదర్శించామని, పారదర్శకంగా ప్రక్రియ పూర్తి చేయడానికి పార్టీల సహకారం అవసరమని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రవి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, పరకాల మున్సిపల్ కమిషనర్ అంజయ్య, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్
- డీసీసీబీలో డీసీఓలతో బ్యాంక్ నిర్వహణ తీరుపై సమీక్ష

అక్షరదర్బార్, హనుమకొండ: జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండలోని డీసీసీబీ బ్యాంక్ ను డీసీసీబీ చైర్ పర్సన్ హోదాలో కలెక్టర్ సందర్శించారు. అనంతరం డీసీసీబీ బ్యాంక్ పరిధిలోని జిల్లా సహకార శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బ్యాంక్ నిర్వహణ తీరును అడిగి తెలుసుకుంటూ బ్యాంక్ సాధించిన రికవరీలు, సొంత డిపాజిట్లు, బ్యాంకు ప్రాపర్టీలు, లోనింగ్ పాలసీ, ఉద్యోగుల పని తీరు తదితర విషయాలపై సమీక్షించి సమర్థవంతంగా చేపట్టుటకు దిశానిర్దేశం చేశారు. బ్యాంక్ నిర్వహణ తీరు సమర్దవంతంగా, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చట్ట ప్రకారం నిర్వహించాలని, బ్యాంక్ పెర్ఫార్మెన్స్ ను పెంచుతూ పోవాలని, బ్యాంక్ సిబ్బంది నిబద్ధతతో విధులు నిర్వహించాలని అన్నారు. సమావేశం అనంతరం 2026 సందర్భంగా బ్యాంక్ రూపొందించిన క్యాలెండర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ డీసీఓ సంజీవరెడ్డి, జనగామ డీసీఓ కోదండరాం, డీసీఓ జయశంకర్ భూపాలపల్లి వాలు నాయక్, వరంగల్ డీసీఓ నీరజ , బ్యాంక్ సీఈఓ వజీర్ సుల్తాన్, డీపీఎం అశోక్ తదితరులు పాల్గొన్నారు.





# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్
విప్లవంలో
భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం
QR కోడ్‌ను స్కాన్ చేయండి.
వేగంగా, సులభంగా
వార్తలను పొందండి.

**ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!**

# మీ నమ్మకమే మా బలం!



Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI N0.TELTEL/2022/81915